# వ్యాకరణాంశములు

1. 'హిమము' ఈ పదానికి పర్యాయపదం కానిది?

   ఎ) సలిలము  బి) తుహినం  సి) మంచు  డి) నీహారం

2. 'పుండరీకం' ఈ పదానికి పర్యాయపదం?

   ఎ) వ్యాఘ్రము  బి) పులి  సి) శార్దూలం  డి) ఇవన్నీ

3. కర్షకుడు, కృషీవలుడు, హాలికుడు అనే పర్యాయ పదాలు గల పదం?

   ఎ) కార్మికుడు  బి) రైతు  సి) పనివాడు  డి) వీరందరూ

4. 'వరాహం' ఈ పదానికి పర్యాయపదం కానిది?

   ఎ) పంది  బి) సూకరము  సి) పోతయ్య  డి) శూరము

5. 'కలాపి' ఈ పదానికి పర్యాయ పదం కానిది?

   ఎ) కలాపము  బి) నెమలి  సి) మయూరం  డి) శిఖి

6. కానచ, విపినం అనే పర్యాయ పదాలు కలిగిన పదం?

   ఎ) అడవి  బి) అరణ్యం  సి) మొదటిరెండు  డి) ఉద్యానవనం

7. 'కన్ను' అనే పదానికి  అర్థం

   ఎ) నేత్రం  బి) లోచనం  సి) చక్షువు  డి) ఇవన్నీ

8. 'మస్తకం' అనగా

   ఎ) ముఖము  బి) మెదడు  సి) బుద్ధి  డి) తల

9. పుష్కలం అనగా

   ఎ) విరివి  బి) అపారం  సి) విరివి,అపారం  డి) 12 సం॥ల కాలం

10. ఆలస్యం, తాత్పరం' అనే అర్థాలనిచ్చే పదం

    ఎ) వేగం  బి) విలంబం  సి) రయము  డి) ఇవన్నీ

11. కరం ఈ పదానికి నానార్థం కాని పదం?

    ఎ) చేయి  బి) కిరణం  సి) ఏనుగు  డి) మిక్కిలి

12. 'పట్టణం, శరీరం, నిత్యం' అనే నానార్థాలుగల పదం?

    ఎ) ఎల్లప్పుడూ  బి) నిరంతరం  సి)ఎల్లప్పుడూ, నిరంతరం  డి) పురము

13. 'శ్రీ' ఈ పదానికి నానార్థం కానిది?

    ఎ) లక్ష్మి  బి) బంగారం  సి) విషం  డి) సాలెపురుగు

14. 'సుధ' ఈ పదానికి నానార్థపదం?

    ఎ) అమృతం  బి) సున్నం  సి) పాలు  డి) ఇవన్నీ

SAKSHI

15. 'అంబరం' ఈ పదానికి నానార్థ పదాలు

ఎ) ఆకాశం, వస్త్రం బి) ఆకాశం, నింగి సి) వస్త్రం, అస్త్రం డి) ఇవన్నీ

16. 'స్వార్థం' ఈ పదానికి వ్యతిరేక పదం

ఎ) ధర్మం బి) స్వర్గం సి) పరార్థం డి) పదార్థం

17. 'చైతన్యం' ఈ పదానికి వ్యతిరేక పదం

ఎ) కదలిక బి) పురోగతి సి) మొదటిరెండూ డి) జడత్వం

18. 'ప్రాచీనం' ఈ పదానికి వ్యతిరేక పదం

ఎ) నవీనం బి) ఆధునికం సి) అర్వాచీనం డి) ఇవన్నీ

19. 'ధనవంతుడు' ఈ పదానికి వ్యతిరేక పదం

ఎ) సంపన్నుడు బి) ధనికుడు సి) దరిద్రుడు డి) పామరుడు

20. 'సౌందర్యం' ఈ పదానికి వ్యతిరేక పదం

ఎ) ఛీత్కారం బి) వికారం సి) సౌభాగ్యం డి) అయోగ్యం

21. 'విద్య' పదానికి వికృతి

ఎ) విద్దె బి) విద్దియ సి) మొదటిరెండు డి) అ విద్య

22. 'విజ్ఞాపనము' ఈ పదానికి వికృతి పదం

ఎ) విజ్ఞానము బి) విజ్ఞాపము సి) విజ్ఞాపం డి) విన్నపము

23. 'మృత్యువు' ఈ పదానికి వికృతి పదం

ఎ) మిత్తి బి) మరణము సి) మృతుయువు డి) ముత్తి

24. 'యజ్ఞం' ఈ పదానికి వికృతి పదం

ఎ) ఆజ్ఞానం బి) యాగము సి) జన్నము డి) ఇవేవికాదు

25. 'శుచి' ఈ పదానికి వికృతి పదం

ఎ) శుభ్రం బి) సుచి సి) అశుచి డి) చిచ్చు

26. 'సౌధం' అనేమాటకు వ్యుత్పత్తి

ఎ) సున్నం లేదు కాబట్టి సౌధం బి) సున్నం కలిగింది కాబట్టి సౌధం

సి) సిమెంటు కలిగింది కాబట్టి సౌధం డి) సుందరమైనది కాబట్టి సౌధం

27. 'కేదారం' ఈ పదానికి వ్యుత్పత్త్యర్థం

ఎ) కేదార తీర్థం బి) కేదార మనే పుణ్య స్థలం

సి) చేతిలోని దారం డి) నీళ్ళు కట్టి దున్నే ప్రదేశం

28. 'పున్నామ నరకం నుంచి రక్షించువాడు' అను అర్థంలో పుట్టిన పదం

ఎ) కొడుకు బి) పుత్రుడు సి) పండితుడు డి) ఇవన్నీ

SAKSHI

29. 'మనువు వలన పుట్టిన వాడు' అనువ్యుత్పత్తి గల పదం

ఎ) మాధవుడు బి) మనువు సి) మొదటిరెండు డి) మానవుడు

30. 'ఒడ్డును ఒరయునది' అనే వ్యుత్పత్తి గల పదం

ఎ) సముద్రం బి) కూలంకష సి) పర్వతము డి) సాగరము

31. సామెతను సంస్కృతంలో ఏమంటారు?

ఎ) సామ్యత బి) లోకోక్తి సి) దృష్టాంతం డి) ఇవన్నీ

32. 'అద్దాలనాడు బిడ్డలుగాని గెడ్డాలనాడు బిడ్డలా' అనేది

ఎ) సూక్తి బి) పొడుపుకథ సి) జాతీయం డి) సామెత

33. కింది వాటిలో సామెత కానిది ఏది?

ఎ) మూడు పువ్వులు – ఆరుకాయలు బి) మొక్కైవంగనిది మానై వంగుతుందా!

సి) గాలిలో దీపం పెట్టి దేవునిదే భారమన్నట్లు డి) కాకి పిల్ల కాకికి ముద్దు

34. 'నిండు కుండ తొణకదు' అనునది

ఎ) సామెత బి) లోకోక్తి సి) మొదటిరెండు డి) జాతీయం

35. ఏ విషయాన్ని పట్టించుకోకుండా ఉండే సందర్భంలో వాడే జాతీయం

ఎ) ఉడుంపట్టు బి) ఆరునూరగు సి) చేజారి పోవు డి) నిమ్మకు నీరెత్తినట్లు

36. కళ్లుకాయలు కాయడం' అనే జాతీయాన్ని ఏ సందర్భంలో వాడుతాము?

ఎ) సుందరదృశ్యాలను చూచే సందర్భం బి) కంటికి గాయమైనప్పుడు

సి) ఎక్కువగా ఎదురు చూచే సందర్భం డి) కంటికి ఇంపైన సందర్భంలో

37. 'ఆరు నూరవడం' అనే జాతీయానికి అర్థం

ఎ) అసంభవం బి) ఆరు నుంచి నూరు అంకెలు సి) సంభవం డి) ఆరు, నూరు

38. 'గగన సుమం' అనే జాతీయానికి అర్థం

ఎ) ఆకాశంలో పూచేపూవు బి) అనంతం సి) దొరికేది డి) దొరకనిది

39. ''ఆకాశంలో కెగిరినా పక్షికాదు, తోక ఉన్నా మేక కాదు, తాడు ఉన్నా ఎద్దుకాదు'' ఈ పొడుపు కథకు సమాధానం

ఎ) విమానం బి) గాలిపటం సి) ఉత్తరం డి) పక్షి

40. 'ఎంత దానం చేసినా తరగనిది, అంతకంతకూ పెరిగేది' ఏది?

ఎ) డబ్బు బి) బంగారం సి) మొదటిరెండూ డి) విద్య

41. 'ఎందరు ఎక్కినా విరగని మంచం, అందరినీ మోసే మంచం' ఏది

ఎ) ఆకాశం బి) చాప సి) భూమి డి) బస్సు

42. 'గోడమీద బొమ్మ గొలుసుల బొమ్మ, వచ్చే పోయే వారికి వడ్డించే బొమ్మ' ఎమిటది?

ఎ) తేలు బి) పాము సి) నీడ డి) ఇవన్నీ

**43. 'చిటారు కొమ్మన మిఠాయి పొట్లం' ఏమిటది?**

ఎ) పండు  బి) జాబు  సి) తేనెపట్టు  డి) గాలిపటం

**44. 'టక్కు టక్కు బండి టక్కులాడి బండి, ఆగకుండ ఎపుడు సాగిపోవు బండి' ఏమిటది?**

ఎ) రైలు  బి) గడియారం  సి) బస్సు  డి) కారు

**45. 'తెల్లని బంతి – చల్లని బంతి; అందని బంతి – ఆడని బంతి ఏమిటది?**

ఎ) గ్లోబు  బి) సూర్యుడు  సి) భూమి  డి) చందమామ

**జవాబులు**

1) ఎ 2) డి 3) బి 4) సి 5) ఎ 6) సి 7) డి 8) డి 9) సి 10) బి 11) సి 12) డి 13) బి 14) డి 15) ఎ 16) సి 17) డి 18) డి 19) సి 20) బి 21) సి 22) డి 23) ఎ 24) సి 25) డి 26) బి 27) డి 28) బి 29) డి 30) బి 31) బి 32) డి 33) ఎ 34) సి 35) డి 36) సి 37) ఎ 38) డి 39) బి 40) డి 41) సి 42) ఎ 43) సి 44) బి 45) డి